# సత్యారాధన

## హ్యూగో మెక్కార్డ్

ప్రభురాత్రి భోజనం సిద్ధపరచబడిన గదిలోనికి పిల్లలు వెళ్లి అక్కడున్న రొట్టెను, ద్రాక్షారసాన్ని వారు తీసికొన్నారు. వారు ఆరాధిస్తున్నారా? భౌతికంగా, ప్రభురాత్రి భోజనంలో క్రైస్తవులు పాలుపొందేటప్పుడు ఏమి చేస్తారో వీరు (పిల్లలు) అది చేస్తున్నారు. ఏదియెలాగున్నా, పిల్లల కార్యాలు ఆరాధన అయ్యుండవు. ప్రభురాత్రి భోజనంలో క్రైస్తవులు పాలుపుచ్చుకునే భౌతికమైన చర్యలు కూడ ఆరాధన కానేరదు, ఎందుకంటే ఆరాధన అంతకు మించినదైయుంది.

## ఆరాధన ఏమైయుంది

**దేవునికి కుమ్మరించుకొనడమైయుంది**

"యోగ్యమైన వ్యక్తికి మర్యాద, ఘనత యివ్వడం"[1] "ఆరాధన" అనే పదానికి అర్థమై ఉంది. *Webster's Dictionary* "ఆరాధన" అనే క్రియావాచకాన్ని ఈ విధంగా నిర్వచిస్తుంది: "దైవముకొరకైన పూజ లేక భక్తి; మతపరమైన సేవ లేక పూజించుట."[2] సాధారణంగా, జనులు తమ సృష్టికర్తను పూజింప కోరుకుంటారు. "–'యెహోవా మందిరమునకు వెళ్లుదమని' జనులు నాతో అనినప్పుడు, నేను సంతోషించితిని" అనే హిత బోధకు సరియైన ఆలోచన గల ప్రతి వ్యక్తి బహు ఉత్సాహముతో స్పందిస్తాడు (కీర్తనలు 122:1).

ఆరాధన కోర్కెగాని, సామర్థ్యంగాని పరంపరగా "పరిణామ" క్రమంగా వచ్చేది కాదు. జంతువులు ఆరాధించలేవు. లేఖనాలు నరునికి జంతువులకు గల తారతమ్యాలకు, పోలికలకు ఒక గిరిని గీస్తున్నాయి.

> దుప్పి నీటివాగులకొరకు ఆశపడునట్లు
> దేవా, నీకొరకు నా ప్రాణము ఆశపడుచున్నది.
> నా ప్రాణము దేవునికొరకు తృష్ణగొనుచున్నది,
> జీవముగల దేవునికొరకు తృష్ణగొనుచున్నది
> దేవుని సన్నిధికి నేనెప్పుడు వచ్చెదను?
> ఆయన సన్నిధిని నేనెప్పుడు కనబడెదను?
> (కీర్తనలు 42:1, 2).

దుప్పికున్న భౌతికమైన తృష్ణ నీళ్లకొరకు వెదకునట్లు చేస్తుంది, మానవుని ఆత్మసంబంధమైన తృష్ణ "రక్షణాధారములైన బావులలోనుండి నీళ్లు చేదుకొనజేస్తుంది"

(యెషయా 12:3).

నరులకు, జంతువులకు మధ్యగల రెండవ పోలిక కీర్తనలు 84:3 ప్రదర్శిస్తుంది:

సైన్యములకధిపతివగు యెహోవా, నా రాజా, నా దేవా,
నీ బలిపీఠమునొద్దనే పిచ్చుకలకు నివాసము దొరికెను
పిల్లలు పెట్టుటకు వానకోవెలకు గూటి స్థలము దొరికెను.

దేవాలయానికి దూరముగానున్న మనుష్యుడు, దేవాలయంలో నివసించే పక్షులయందు అసూయను కనుపరచుతున్నాడు. తాను కూడ అక్కడే నివసింపగోరుతున్నాడు:

యెహోవా మందిరావరణములను చూడవలెనని
నా ప్రాణము ఎంతో ఆశపడుచున్నది. అది సొమ్మసిల్లుచున్నది.
జీవముగల దేవుని దర్శించుటకు నా హృదయమును
నా శరీరమును ఆనందముతో కేకలువేయుచున్నవి
(కీర్తనలు 84:2).

నీ మందిరమునందు నివసించువారు ధన్యులు!
వారు నిత్యము నిన్ను స్తుతించుదురు (కీర్తనలు 84:4).

అప్పుడు, దేవుని స్తుతించుట ఆరాధనయైయున్నది. దైవికమైన ఆత్మవైపుకు మానవ ఆత్మ వెళ్లుతూ ఉంటుంది. ఆరాధకుని ఎవరు సృష్టించి కాపాడుతున్నాడో ఆయనకు అది పూజయైయుంది అది అభినందన. “నేను నీవాడను, నేను నిన్ను ప్రేమిస్తున్నాను” అని చెప్పడానికి అది ఒక మార్గమైయుంది.

దావీదు దినములలో దేవాలయమునకు పిలువబడిన యూదుడు ఎలా ఆనందించేవాడో (కీర్తనలు 122:1), అలాగే పరిశుద్ధులు తరువాత కూడుకొనబోయే సమయంకొరకు ఆత్రుతగా ఎదురు చూస్తూ ఉంటారు. సంఘ కూడికను పోగొట్టు కున్నట్టయితే, క్రైస్తవుడు దుఃఖపడతాడు (కీర్తనలు 84:2).

“దేవుడు మాత్రమే ఈ మహా విశ్వాన్ని నిర్మించగలడనే” ఆశ్చర్యపు పలుకులతో ఈ సృష్టి యొక్క మహాత్మ్యములు మానవ మనస్సును నింపినప్పుడు ఆరాధన ప్రతిచర్యయై ఉంటుంది! ఆరాధన యొక్క సారము అదృశ్యంగాను, అస్పర్శనీయంగాను ఉంటుంది. “నీవెంత ఘనుడవు!” (“How Great Thou Art!”) అని పాడే ఒకని మనస్సులోని ఫీలింగ్, ఉద్వేగం పూజలోని ఆలోచన, అభినందనయై ఉంటుంది.

### మనస్సు యొక్కయు

ఆరాధన అనేది (అంతరంగపు, అదృశ్యమైన, తూచబడని, నిత్యమైన) మానవ ఆత్మ (జెకర్యా 12:1; మత్తయి 22:32 చూడు) దైవాత్మతో అన్యోన్య సంబంధము కలిగియుండునదై ఉన్నందున, అది ఏ విధంగాను భౌతికమైనదైయుండదు. ఆరాధన అనేది గౌరవము, భక్తి, పూజ అనేవాటిని వ్యక్తపరచునదైనట్టయితే, ప్రాథమికంగా అది ఉద్వేగమును, మనస్సు యొక్క ఆలోచనయైయుంది. ఆరాధికుని మనస్సులో ఉన్నవాటితో

భౌతిక చర్యలు వెంటపోతాయి, కాని అవి కేవలం వెంట వెళ్లేయి మాత్రమే. ప్రార్థనలో తల లేదా శరీరం వంచడమో, దేవునికి స్తుతులు పాడడంలో పెదవులు కదపడమో ప్రభురాత్రి భోజనంలో పాల్గొనడానికిని, కానుకలు సమర్పించడానికిని చేతులు ఉపయోగించడమో జరుగవచ్చు కాని, అదే ఆరాధనయైయుండదు. ఇవి భౌతికంగా జరిగే వెలుపటి కార్యములైయుండగా, ఆరాధన సంపూర్ణంగా అంతరంగమైనదియు, మానసికమైనదియునైయుంది.

మనుష్యులు తమ పెదవులతో ప్రేమ కనుపరచుతూ, వారి హృదయాలు డబ్బును ఆశిస్తున్నప్పుడు ఆరాధన జరగడం లేదు. (యెహెజ్కేలు 33:31 చూడు.) క్రీస్తు శరీరమని వివేచించడం (1 కొరింథీయులకు 11:29; KJV) వ్రేళ్లతోను, నోటితోను జరుగదు. వారి హృదయాలు దేవునికి దూరంగా ఉన్నప్పుడు, జనులు దేవుని తమ పెదవులతో ఘనపరచగలరు (మత్తయి 15:8). ఆరాధన యొక్క ప్రాధాన్యత ఆరాధకుని హృదయంలో ఉంటుంది.

**సారము మరియు బహిరంగము**

ఆరాధన సంపూర్ణంగా అంతరంగ సంబంధమైనదైయుండగా, భౌతిక కార్యాలు దాదాపుగా అన్నివేళలా ఆరాధనకు వెంటవస్తాయి. చరిత్రను బట్టి, తన హృదయంలో ఆరాధకుడు ఎలా ఫీలౌతూ ఉంటాడో, అతడు తరచుగా బయటికి వ్యక్తపరచుతూ ఉంటాడు; దేహాన్ని సాగిలపడచేసినట్టుగా. నిజంగా, ఆరాధనను చిత్రించడానికి ఉపయోగింపబడిన హెబ్రీ పదం *shachah* మొదటిగా, "క్రిందికి వంగుట" అని అర్థం. శారాను సమాధి చేయడానికి అబ్రాహాము స్థలాన్ని కొంటున్నప్పుడు, అతడు లేచి "ఆ దేశపు ప్రజలైన హేతు కుమారులకు సాగిలపడ్డాడు" [*shachah*] (ఆదికాండము 23:7). దేవుని ఆరాధించడానికి అబ్రాహాము అంతరంగము సాగిలపడడానికి కూడ అదే పదం ఉపయోగించబడింది. విడిది స్థలంలో వేచియుండుడని తన పనివారితో అతడు చెప్పినప్పుడు అతడిలా అన్నాడు, "–మీరు గాడిదతో ఇక్కడనే ఉండుడి; నేనును ఈ చిన్నవాడును అక్కడికి వెళ్లి (దేవునికి) మ్రొక్కి [*shachah*] మరల మీయొద్దకు వచ్చెదము" (ఆదికాండము 22:5).

అలాగే, ఆరాధనకు అధికంగా ఉపయోగింపబడిన గ్రీకు పదం, *proskuneo*. మొదటిగా, (ముందుగా తగిలించింది లేకుండ) "ముద్దాడుటకు" అని అర్థం. ప్రాచీన పారసీకులు, మోకాళ్లమీద వంగి, రాజుగారి చేతిని, కాలిని లేక వస్త్రపు చెంగును ముద్దాడ గోరేవారు. కాలక్రమంలో, *proskuneo* అనే భౌతిక కార్యము ఆరాధన యొక్క మానసిక చర్యకు మార్చబడింది. "యథార్థముగా ఆరాధించువారు [*proskunetai*] ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించుదురు [*proskunesousin*]" (యోహాను 4:23).[3]

(పిలాతు ఆస్థానంలో సైనికులు యేసు యెదుట మార్కు 15:19లో) మోకాళ్లూని నమస్కారం చేసినట్టును (మత్తయి 26:49లో యూదా చేసినట్టు) నిజంగా ముద్దు పెట్టుకొనడం హృదయంలో ఏ గౌరవం లేనప్పుడు వేషధారులచే ఆలాటివి జరిగింప బడవచ్చు. రాజును కత్తితో పొడవక ముందు రాజైన ఎగ్లోను ఎదుట నమస్కరించి

చిరునవ్వుతో తన వస్త్రం క్రింద తొడమీద తన ఖడ్గాన్ని కట్టుకొనిన ఏహూదును ఒకడు చిత్రించుకొనవచ్చు (న్యాయాధిపతులు 3:14-23). వెలుపటికి కన్పించే గౌరవార్థమైన కార్యములే భక్తియనిగాని లేక ఆరాధనలని కాని పిలువబడనేరవు. అంతరంగపు సాగిలపడడం హృదయంలో జరుగకుంటే ఆరాధన జరుగలేదు.

అందునుబట్టి, బహిరంగమైనదేదీ ఆరాధనా సారమైయుండదు. భౌతికమైన కార్యములుగా నేను ఆరాధనను చూచి, "ఆరాధన యొక్క అయిదు కార్యములు" అని మాట్లాడి నేను తప్పు చేశాను. జిహ్వాఫలము, పాటలు పాడడం, తనంతట అదే "ఆరాధనయై" ఉండదు; కాని, అది హృదయములో జరిగే ఆరాధనను వెంటాడుతుంది (హెబ్రీయులకు 13:15; 1 కొరింథీయులకు 14:15). ఆరాధన అనేది కేవలం అంతర్గతమైనది.

ప్రభురాత్రి భోజనం చేయడంలో ఒకడు తన చేతులను, నోటిని వాడాలి, కాని గాయపరచబడి రక్తం కారుతున్న ప్రభువు దేహం నిమిత్తం కృతజ్ఞతతో వివేచించడంలో ఆరాధన ఉంది (1 కొరింథీయులకు 11:29). ఆరాధన పూర్తిగా మానసికమయ్యింది.

పాటలు పాడడం, ప్రభురాత్రి భోజనం చేయడమెలాగో, మిగిలిన మూడు "ఆరాధనా కార్యములు" కూడ అలాగే. బయటికి కన్పించేది మాత్రమే ఏదీ ఆరాధనయైయుండదు – ప్రార్థించేది కాదు, కానుకలిచ్చేది కాదు, బైబిలు పఠనం కాదు. "ఆరాధనను వ్యక్తపరచే అయిదు విషయాలు" లేక "ఆరాధనను వెంటాడే (ఆరాధన వెంట వచ్చే) అయిదు కార్యములు" అని మాట్లాడ నేర్చుకున్నాను. చివరికి, ఆరాధనా సారాన్ని నేను నేర్చుకున్నాను.

ఒక సాయంత్రపు వేళ నాహోరు పట్టణం వెలుపలనున్న బావియొద్ద నిలిచి, అబ్రాహాము సేవకుడు ఆరాధిస్తున్నాడు. నీవు అక్కడ ఉండియున్నట్టయితే, నీవు దాన్ని ఎరిగియుండేవాడవు కావు. అతడు మోకరించలేదు, ఆకాశం తట్టు అతడు తన చేయి ఎత్తలేదు, అతని కండ్లు మూయబడలేదు, ఏ మాటలు పలుకలేదు, అతని పెదవులు కూడ కదలలేదు; మనః పూర్వకమైన ప్రార్థనలో దేవునితో మాట్లాడుతూ తన హృదయంలో ఆరాధించాడు (ఆదికాండము 24:12-14). ప్రధానంగా, అప్పుడు ఆరాధన అనేది కేవలం ఆలోచించడమే – పరలోకమందున్న తండ్రితో ఆత్మ విషయం తెలియజేస్తుంది.

## ఏది ఆరాధన కాదు

### "మనం చేసే ప్రతిదీ" కాదు

క్రైస్తవుడు చేసే ప్రతిదీ దేవుని మహిమపరచునదైయున్నందున (1 కొరింథీయులకు 10:31), తన జీవితాన్ని మతపరం కానిది, మతపరమైనదని విభజించకూడదని కొందరు ఉపదేశిస్తున్నారు. మనం చేసే సమస్తం ఆరాధనయేనన్నట్టు ఈ ఉపదేశకులు తీర్మానించారు.

ఇలా భావం చెప్పే ఉపదేశకులు రోమా 12:1 యొక్క ఆయా తర్జుమాలచే తప్పుగా నడిపింపబడినట్టున్నారు: "... పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని ... ఇట్టి సేవ మీకు

యుక్తమైనది" (KJV; నొక్కి పలికింది నాది). NASB, NRSV, NIVలు "సేవ" అనే పదాన్ని తొలిగించి ఆ వచనంలో "ఆరాధన" అనేదాన్ని పెట్టారు. మన దేహాలు 24 గంటలు క్రైస్తవ సేవకు సమర్పింపబడినందున, వారు చేసే ప్రతిదానిలో వారు ఆరాధిస్తున్నారని అనడానికి యిది ప్రేరేపించింది.

క్రీస్తువారికి నూటికి నూరుపాళ్లు అప్పగించుకున్నంతమట్టుకు వారు ఉపదేశించేది సత్యమే. "కాబట్టి మీరు భోజనముచేసినను పానముచేసినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమకొరకు చేయుడి" (1 కొరింథీయులకు 10:31); "జీవించువారికమీదట తమకొరకు కాక, తమ నిమిత్తము మృతిపొంది తిరిగి లేచినవాని కొరకే జీవించుటకు" క్రీస్తు ప్రేమ క్రైస్తవులను బలవంతము చేస్తుంది (2 కొరింథీయులకు 5:14, 15). ఒకడు పార్ట్-టైమ్ క్రైస్తవుడైయుండ వీలుపడదు; అతడు రాత్రింబగళ్లు క్రైస్తవుడే; ఈ జీవిత కాలంలో పని విరమణ జరుగదు. పూర్ణంగా అతడు తన్నుతాను మరచిపోతాడు. సమస్తాన్ని విడిచిపెట్టనివాడు తనకు శిష్యుడు కానేరడని ప్రభువు సెలవిచ్చారు (లూకా 14:33).

మరోవైపు, ఒకని మనస్సులోని ఆలోచన, హృదయపూర్వకమైన ఉద్వేగం ఆరాధన యొక్క సారమై - భౌతిక చర్యలు ఆరాధనకు వెంట వచ్చునవైనట్టయితే - అప్పుడు మనం చేసే ప్రతిదీ ఆరాధనయై ఉండదు. రోమా 12:1లోని గ్రీకు పదం (*latreuo*) కొన్ని సందర్భాలలో "ఆరాధన" అని సరిగా తర్జుమా చేసిన మాట నిజం. (హెబ్రీయులకు 10:2లో ఆ పదం యొక్క ఒక రూపం "ఆరాధించువారు" అని తర్జుమా చేయబడింది.) ఏదియెలాగున్నా, ఆ పదానికి అసలైన అర్థం "సేవించుట" ఆ సేవ దేవునికి కావచ్చు, మనిషికి కావచ్చు. (*Latris* అంటే కూలికి పెట్టుకున్న దాసుడు అని అర్థం; *latron* అంటే "బాడుగ లేక జీతము" అని అర్థం.) కొన్నిసార్లు ఈ పదం యొక్క రూపాలు దేవునికి జీవితాంతం సేవ చేయడాన్ని సూచిస్తాయి (అపొస్తలుల కార్యాలు 24:14; హెబ్రీయులకు 12:28).

రోమీయులకు 12:1 సందర్భం ఒకడు తన జీవితాన్ని సజీవయాగముగా సమర్పించుకొన్నట్టుంది. ఈ యాగము జీవితాంతమువరకు ఉండేది, అది ధ్యానం కాదు (ధ్యానం ఆరాధనయైయుంది). దేవునిని మానవుడు దినానికి 24 గంటలు సేవించడానికి క్రైస్తవులు పిలువబడ్డారు, అయితే అంతసేపు ఆరాధనలో నిమగ్నమైయుండడం అసాధ్యం (ధ్యానం రోజుకు 24 గంటలు అసాధ్యం). ఒకవేళ ఒకడు తన మనస్సును దేవునిపై రోజుకు 24 గంటలు ఉంచగలిగినా, ఆలాటి వ్యక్తి పనికిరాడు; తన జీవితంలో అభ్యాస సంబంధమైన ఏ మంచిని సాధించలేడు. అతడు ఆరాధన తప్ప మరేమీ చేయకపోతే, పనీ చేయలేడు, తిండీ తినలేడు.

### కొనసాగించుతూ ఉండేది కాదు

ఆరాధన ఎడతెరిపి లేనిది కాదు. పర్వత శిఖరం మీద ఆరాధించడానికి అబ్రాహాము ఎక్కిపోయాడు; అప్పుడు, ఆరాధన అనంతరం, పర్వతం దిగి తన విడిదికి వచ్చి చేరుకున్నాడు (ఆదికాండము 22:1-5).

చావ సిద్ధంగానున్న తన కుమారుని కొరకు దావీదు ఉపవాసముండి ఏడు దినాలవరకు ప్రార్థిస్తున్నాడు (2 సమూయేలు 12:15-20). తన బిడ్డ చనిపోయిన సంగతి రాజు ఎరిగినప్పుడు, "దావీదు నేలనుండి లేచి స్నానముచేసి తైలము పూసికొని వేరు వస్త్రములు ధరించి యెహోవా మందిరములో ప్రవేశించి మ్రొక్కి తన యింటికి తిరిగి వచ్చి భోజనము తెమ్మనగా వారు వడ్డించిరి; అప్పుడు అతడు భోజనము చేసెను" (20 వ.). అతడు స్నానం చేయడం, అతడు వస్త్రాలు మార్చుకొనడం, అతడు యెహోవా మందిరానికి నడిచిపోవడం - అనే చర్యలు తన ఆరాధనకు ముందు జరిగిపోయాయి. ఆరాధనా సమయం అయిపోయిన తరువాత, భోజనం చేయడానికి అతడు యింటికి పోయాడు. అతని ఆరాధన ఎడతెరిపి లేనిది కాదు, అలాగే మనది కూడ కాదు.

ఒక ఐతియొపీయుడు "ఆరాధించుటకు యెరూషలేమునకు" రమారమి 500 మైళ్లు తన రథంమీద వెళ్లాడు (అపొస్తలుల కార్యములు 8:27), అటు తరువాత అతడు యింటికి తిరిగి వెళ్లాడు. అతడు ఆరాధించడానికి ముందు దీర్ఘమైన ప్రయాణం జరిగింది. ఆ తరువాత తిరిగి ప్రయాణం జరిగింది. ఆరాధన క్రమమైన విరామముల మధ్య జరిగింది; దానికి ఆరంభముంది, అంతముంది. ఐతియొపీయుని సందర్భంలో అది ఆరంభమై అంతమయ్యింది మరల ఆరంభమయ్యింది.

**అది సేవవంటిది కాదు**

"ఆరాధించుటకు ప్రవేశించు; సేవ చేయుటకు వెళ్లు" అంటు పూర్వపు గురుతు కొన్ని ఆరాధనా స్థలాల్లో ద్వారంపై వ్రేలాడుతూ ఉంటుంది. ఆ ఐడియా యిప్పటికినీ ఖచ్చితమైయుంది. కొన్ని సందర్భాలలో యేసు ఒంటరిగా ప్రార్థించారు (ఆరాధించారు) (మార్కు 1:35), మరియు కొన్నిసార్లు ఆయన బహిరంగంగా ప్రార్థించారు (ఆరాధించారు) (మత్తయి 15:35, 36). ఏదియెలాగున్నా, ఆయన ఆరాధనకంటెను ఎక్కువే చేశారు: ఆయన "మేలు చేస్తూ సంచరించారు" (అపొస్తలుల కార్యములు 10:38).

ఆరాధన దేవుని సేవించుటయైయుంది, మరియు మనం "worship services"కు వెళ్లతాం అనడం రైటే, ఏదియెలాగున్నా, service అన్నియు ఆరాధన కాదు. భూమిని దున్నడం, గిటారాను వాయించడం, భోజనం చేయడం ఆరాధన కాదు.

ఆరాధన ఊర్ధ్వముఖంగా ఉంటుంది - దేవునికి స్తుతులు సల్పుతుంది. Service అనేది సమాంతరమయ్యింది - మానవ జాతికి సహాయం చేయడానికి చాపబడిన చేతులు. ఒకడు తన కుటుంబాన్ని పోషించడం, పిల్లలను పెంచడం, బాధింపబడినవారిని విడిపించడం, లేక సెలవు తీసికొనడం సరియే (1 తిమోతి 5:8, 10; మార్కు 6:31). ఏదియెలాగున్నా, ఆలాటి పనులు ఆరాధన కాదు. తారతమ్యాన్ని ఈ రూపంలో చూపవచ్చు:

| ఆరాధన | సేవ |
|---|---|
| దేవునికి - యోహాను 4:24; అపొ. 17:24, 25 | మానవాళివైపు - గలతీ. 5:13; హెబ్రీ. 6:10 |
| యోచన - కీర్తన. 95:4 | కార్యము - ఎఫెసీ. 4:28 |
| అంతరంగికమైనది - అపొ. 17:25 | బహిరంగమైనది - లూకా 10:33-35 |

| | |
|---|---|
| నిలువుగా వెళ్లునది – కీర్తన. 95:6; యోహాను 17:1 | సమాంతరమైనది – మత్తయి 10:42 |
| ఆపి ఆపి జరుగునది – ఆది. 22:5; 2 సమూ. 12:20 | కొనసాగునది లేక ఆపివేయునది – అపొ. 6:2; 1 తిమోతి 5:10 |
| ఐదు వెంట వచ్చు కార్యములు – అపొ. 2:42; ఎఫెసీ. 5:19 | వెయ్యి పనులు – తీతు 3:1; గలతీ. 6:9 |

## ముగింపు

ఓ, బహిరంగ ఆరాధన మనోహరమును, సరళమునైయుంది! ఆదివారమున క్రైస్తవులు రొట్టె విరచడానికి కూడి వస్తారు – దృశ్యమైన, భౌతిక కార్యక్రమం – కాని వారి హృదయాల్లో, రక్తం కారుతుండే ప్రభువు దేహాన్ని వివేచిస్తూ ఉంటారు (1 కొరింథీయులకు 11:29; KJV).

తమ పరలోకపు తండ్రికి వారి పెదవులు విప్పి సంతోష గానంగా స్తుతియాగం చేస్తారు (హెబ్రీయులకు 13:15). చూచేవారు "పై రూపాన్ని చూస్తారు, దేవుడు హృదయాన్ని చూస్తాడు" (1 సమూయేలు 16:7). ప్రభువుకు వారు యిష్టపూర్వకంగా కానుకలు సమర్పిస్తారు (2 కొరింథీయులకు 9:7). బాలుడైన యేసును కనుగొని, సాగిలపడి ఆయనను పూజించి, తమ పెట్టెలు విప్పి, బంగారమును సాంబ్రాణిని బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించినట్టే (మత్తయి 2:11).

జ్ఞానులు (సాగిలపడడం) మోకరించడంగాని, వారి కానుకల సంపదగాని ఆరాధన కాదు – అవి కేవలం వారి ఆరాధన వెంట వచ్చినవే. ప్రార్థన ధూపంలా దేవునివైపుకు వెళ్లుచుండగా, ఎక్కువమంది క్రైస్తవులు తమ కండ్లు మూసికొంటారు, కాని వారి కండ్లు మూయడం ఆరాధన కాదు; అది ఆరాధకుడు దేవునితో మాట్లాడడం మీద తన మనస్సును నిలుప సహాయపడడానికి మాత్రమే.

---

సూచనలు

[1]"Worship" అనే ఆంగ్ల పదం ఆంగ్లో శాగ్జన్ పదమైన "*weorthscipe*"నుండి వచ్చింది. అది *weorth* అంటే, worth, మరియు *scipe* అంటే "ship" అనే సంయుక్త పదం; కావున గౌరవనీయులైనవారికి "మర్యాద, గౌరవంను" చెల్లించుట. [2]*Webster's New World College Dictionary,* 3d ed. (1997), s.v. "worship." [3]శరీర సంబంధమైన చలనములు లేకుండ ఒకడు ఆరాధించవచ్చునని నేను నమ్ముతాను. శరీర సంబంధమైన ఏ మాట లేకుండగనే క్రైస్తవులు తమ హృదయాల్లో *psallo* చేయవచ్చునని పౌలు నమ్మాడు (ఎఫెసీయులకు 5:19). వారి *psallo-ing* పాడుటతో (*aido*) వెంటాడబడింది; కాని ఎఫెసీయులకు 5:19లో *psallo* మరియు *aido* అనేవి రెండు వేరైన కార్యములు – ప్రతి ఒక్కటి రెండోది లేకుండ ఒకటి ఉండవచ్చు. *Psallo* అనేదానిలో మీటుట అనేది స్వభావ సిద్ధంగా ఉంది. ఒకడు వడ్లవాని లైన్ లాగుతాడో, అక్షరార్థమైన వీణనే మీటుతాడో లేక అలంకారమైన హృదయపు నారినే మీటుతాడో – ఆ పదం స్వయంగా ఏమీ చెప్పలేదు. అలాగే, శరీర చర్యలతో ఒకడు ఆరాధిస్తాడో లేదో *shachah* మరియు *proskuneo* అనే పదాలు చెప్పలేదు.

# క్రైస్తవుడు పాడేది ఎలా?

## హ్యూగో మెక్కార్డ్

*"ఆత్మతో పాడుదును* [psallo], *మనస్సుతోను పాడుదును* [psallo]*"*
*(1 కొరింథీయులకు 14:15).*

దేవునికి స్తుతులు పాడవలెనని క్రైస్తవులు ఆజ్ఞాపించబడ్డారు. యాకోబు 5:13 యిలా అంటుంది, "... ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను." సంతోషము కలిగిన క్రైస్తవులు *psallo,* పాడవలెను. దాని అర్థమేమి?

### పదం యొక్క అర్థం

*Psallo* అనే గ్రీకు పదం "తాకు" అనే అర్థం యిచ్చు *psao* అనే పదం యొక్క బలపరచబడిన రూపమై ఉంది. అది "రుద్దు" అనే *psocho*కు సజాతి పదం (లూకా 6:1). "మీటు" (వడ్రంగి తాడువలె), "లాగు" (వెంట్రుక); "కొట్టు," (ఉమ్మివేయుటకు కాంక్షించునట్టు) "సంధించు" (విల్లునారిని); "వాయించు," (వీణెను); మరియు "పాడు" అనే బైబిలుకు అన్యమైన ప్రయోగాలు వేర్వేరు వాచ్యార్థాలనిస్తాయి. "నారిని మీటు లేక లాగు" మరియు "ఒక కీర్తన, ఒక పాట" అనే నామవాచకపు పదాలు లేక విశేషణాలు చేర్చబడ్డాయి.

పాత నిబంధన (సెప్టుజెంట్, లేక LXXలో) కనీసం ఎనిమిది ప్రయోగాలు కన్పిస్తాయి:

(1) "వాయించుట" (వీణె; కీర్తనలు 33:3);

(2) వీణె సుంఫోనీయవంటి వాయిద్యాలను వాయించుట (దానియేలు 3:5);

(3) వాయిద్యములు వాయించుటవలన కలిగే ధ్వని (ఆమోసు 5:23);

(4) కీర్తనలు పాడువారు, తంతి వాయిద్యములు వాయించువారు (కీర్తనలు 68:25);

(5) "పాడుట" (పదితంతుల స్వరమండలముతో, సితారాతో, తంబురతో మరియు/లేక నాట్యమాడుట; కీర్తనలు 33:2; 57:9; 71:22; 92:3; 149:3);

(6) "పాడుట" (బహు తరుచైన ప్రయోగం; న్యాయాధిపతులు 5:3; కీర్తనలు 7:17; 9:2, 11; 13:6; 18:49; 21:13; 27:6; 30:4, 12; 47:6, 7; 59:17; 66:2, 4; 68:4; 75:9);

(7) "గాయకులు" (ఎజ్రా 7:24);

(8) పాటగా గాని, కీర్తనగా గాని పాడినది (కీర్తనలు 95:2).

*Psallo* రూపాలను క్రొత్త నిబంధన 12 సార్లు ఉపయోగించింది. ఏదియెలాగున్నా, ప్రకటన 5:8; 14:2; మరియు 15:2 వీణెలను వెంబడించిన పాడడంలో *psallo*

ఉపయోగింపబడలేదు. ఈ లేఖన భాగాలు భూమిపైనున్న సంఘాన్ని సూచించవు; ధూపము, బలిపీఠము, నాలుగు జీవులు అక్షరార్థంగా తీసికోబడనప్పుడు యివియు అక్షరార్థం కానేరవు.

*Psallo* అనే పదానికి ఉన్న మూడు పాత నిబంధన అర్థాలు క్రొత్త నిబంధనలో కన్పిస్తాయి. కీర్తనలు లేక పాటలనేవి ఏడుసార్లు సూచింపబడ్డాయి (లూకా 20:42; 24:44; అపొస్తలుల కార్యములు 1:20; 13:33; 1 కొరింథీయులకు 14:26; ఎఫెసీయులకు 5:19; కొలొస్సయులకు 3:16). నాలుగుసార్లు "పాడుట" అని అర్థం (రోమా 15:9 [కీర్తనలు 18:49ని కోట్ చేస్తూ]; 1 కొరింథీయులకు 14:15 [రెండుసార్లు]; యాకోబు 5:13). *Psallo* అనే ప్రయోగం "పాడుట" అనే క్రొత్త నిబంధన అర్థం అపొస్తలుల కార్యములు 16:25 మరియు హెబ్రీయులకు 2:12; 13:15లచే బలపరచ బడుతుంది.

ఎఫెసీయులకు 5:19లో "వాయించుట" అనే అర్థం ఒకే ఒకసారి ఉంది, కాని ఆ వాయించడం అక్షరార్థం కాదు. పాత నిబంధనలోవలె అది అక్షరార్థమైనదైతే, పాత నిబంధనలోవలె అక్షరార్థమైన వాయిద్యములు ప్రత్యేకించి కన్పించడాన్ని కనిపెడతాం (కీర్తనలు 71:22 [LXX 70:22]; దానియేలు 3:5; ఆమోసు 5:23లను చూడు). ఎఫెసీయులకు 5:19 అక్షరార్థమైన వాయిద్యాలను మించి అలంకారమైనదాన్ని అది సూచిస్తుంది: అది హృదయం. దావీదు సితారా తీగలను అక్షరార్థంగా మీటినట్టు హృదయాల్లో గానం చేయడానికి క్రైస్తవులు అలంకారమైన తీగలను మీటవలసినవారై ఉన్నారు.

## అర్థం మారిపోయిందా?

క్రీ.శ. మొదటి శతాబ్దంలో *psallo* అనే పదం యొక్క అర్థం మారిపోయి "పాడుటగా" నిలిచిపోయిందనే భావన ఎఫెసీయులకు 5:19చే వ్యతిరేకించబడింది, అక్కడ "పాడుట" అనేది *psallo* కాదు, గాని *aido*. అక్కడ *psallo* అనేదాని అర్థం "హృదయాన్ని మీటుట"; అది అలంకారంగా వాయించుట, "గానము చేయుట" అని తర్జుమా చేయబడింది. క్రీ.శ. మొదటి శతాబ్దములో, "వీణెను వాయించుట" అనే అర్థంతో Josephus ప్రయోగించాడు.[1] ఏ శతాబ్దంలోనైనా ఆ పదం ఏ భావంతోనైనా రచయిత వినియోగించవచ్చు.

## భౌతికమైన వాయిద్యం అవసరమా?

ఎఫెసీయులకు 5:19లోని "సంగీతములు" అంటే తీగలను మీటుట అవసరమై యున్నట్టు కొందరు స్థిరంగా చెప్తూతారు. అది నిజమైతే, ఈ విషయంలో క్రొత్త నిబంధనను గౌరవించేవారికి యాంత్రిక సంగీతం ఉపయోగించాలా లేదా అనే విషయంలో ఎన్నుకునే స్వాతంత్ర్యం ఏ మాత్రం ఉండదు. వారు తప్పక దాన్ని ఉపయోగించవలసిందే (ఎఫెసీయులకు 5:19ని గ్రీకులో చదువుతాం, వాద్య సంగీతాన్ని నిరాకరించే) పది

కోట్లమంది *psallo* అంటే యంత్ర వాద్యమని అనుకున్న గ్రీకులకు "psalms" (*psallo* అనే గ్రీకు క్రియా పదంనుండి తీసుకున్నది). అంటే అసలు అర్థమేమిటో తెలియదని అనుకోవాలి.

ఒక్క లేఖన భాగంలో 1 సమూయేలు 16:16, 23లో దావీదు యొక్క సితారావలె మీటవలసిన వాయిద్యం చేర్చబడింది, *అది యంత్ర వాయిద్యం కాకపోయినా.* క్రొత్త నిబంధన పరికరము క్రైస్తవుని "హృదయం" (ఎఫెసీయులకు 5:19). దావీదు యొక్క *psallo* తన సితారా తంతులను తాకుట, మీటుట ఎలాగో, క్రైస్తవుని హృదయ నాడులను తాకుట మీటుటగా *psallo* వర్ణిస్తుంది. "పాడుచు [*aido*] మీ హృదయములో గానము (psallo) చేయుచు" అనే తర్జుమా (KJV) "నీ హృదయముతో పాడుచు గానము చేయుచు" (ASV) అనే తర్జుమాలు మంచివియు, రమ్యమైనవైయున్నాయి, *psallo* యొక్క తాకుడు చర్య "పాడుచు నీ హృదయపు తంతులను మీటుతూ" అనేది ఎక్కువ ఖచ్చితంగా ఉంటుంది.

"మీ హృదయములో" అంటే "హృదయపూర్వకంగా" అని భావమని చెప్పుతూ ఎఫెసీయులకు 5:19లో హృదయపు నారిని మీటుట అనే విశేష్యం లేదని కొందరంటారు. ఏదియెలాగున్నా, హృదయ నాడులను మీటడం లేనట్టయితే, అక్షరార్థంగా హృదయపూర్వకంగానైనా ఏదో యొకదానిని మీటవలసియుంటుంది. అప్పుడు, అక్షరార్థంగా మీటడానికి ఏమి అవసరమైయుంటుంది? అక్షరార్థమైన వీణె లేక సితారాను మీటడం అని ఎవరైనా ఊహించదలచుకుంటే, క్రొత్త నిబంధన సంఘం గాని, సంఘ పితరులు గాని ఎందుకు అలా చేయలేదో ఆ వాస్తవాన్ని అతడు వివరించవలసి యుంటుంది.

## చరిత్ర యొక్క సాక్ష్యం

*The Church Fathers and Musical Instruments* అనే రచనలో[2] ఆది సంఘపు సంగీతం యావత్తు పూర్తిగా గాత్ర సంబంధమైనదే, ఆరాధనలో వాయిద్య సంగీతాన్ని సంఘ పితరులు నిరాకరించారని James W. McKinnom సూచించాడు. అందువలన ఎఫెసీయులకు 5:19లో అక్షరార్థంగా సితారా (లేక వీణె)ను మీటడాన్ని మానివేయాలి; అప్పుడు హృదయపు నాడులను మీటే అలంకారపు స్థితికి ఒకడు తిరిగి నెట్టబడతాడు.

## అది సాధారణమైనదా?

"గానము చేయు" అనే ప్రయోగం సాధారణమైనదనియు గాత్రము మరియు వాయిద్య సంగీతములతో కూడినదనియు అని కొందరన్నారు. "Making melody" అనే ఆంగ్ల ప్రయోగంలో అది నిజమే కాని, *psallo* అనే దానిలో సత్యం కాదు. సందర్భంలో, *psallo* అంటే "వాయించడం" లేక "పాడుట" కావచ్చు – ఆ పదం వచ్చినప్పుడు రెండు అర్థాలు ఒకేసారి రావు.

అనేక గ్రీకు లెక్సికన్స్‌లో *psallo*కు నిర్వచనం "పాడడం" (విస్తారంగా ఉపయోగించే ఆంగ్లంలోని క్రొత్త నిబంధన తర్జుమాలలో కూడ) అని నాల్గు స్థలాల్లో తటస్థించింది:

> ... ఈ హేతువుచేతను అన్యజనులలో నేను నిన్ను స్తుతింతును; నీ నామసంకీర్తనము [*psallo*] చేయుదును (రోమా 15:9).
>
> కాబట్టి ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును; ఆత్మతో పాడుదును [*psallo*], మనస్సుతోను పాడుదును [*psallo*] (1 కొరింథీయులకు 14:15).
>
> ... ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను [*psallo*] (యాకోబు 5:13).

దేవుని సంకల్పంలో, రెండు విషయాలు ప్రతి క్రైస్తవుని యెదుట ఉంచబడ్డాయి: (1) కొంత బాహ్యమైనది బయటికి విన్పించేది, "జిహ్వా ఫలము" (హెబ్రీయులకు 13:15) అంటే, "పాడుట" మరియు (2) మరికొంత అంతరంగంలో విన్పించేది – "హృదయపు నారులను మీటేది" – అంటే, హృదయంలో పాడుచు గానం చేసేది (ఎఫెసీయులకు 5:19).

దేవుడు సంకల్పించిన ఈ రెండు కార్యములు విడదీయబడనివి. హృదయంలో గానం చేయకుండ కేవలం పెదవులతో పాడడం ఖండించబడింది. ఆలాటి పాటలు పాడడంలోని తన తండ్రి దృష్టిని యేసు కోట్ చేశారు:

> వేషధారులారా – "ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు" అని యెషయా మిమ్మునుగూర్చి ప్రవచించిన మాట సరియే ... (మత్తయి 15:7–9).

## ముగింపు

ప్రతి క్రైస్తవుడు పాడవలసివచ్చినట్టయితే, ఒక్కడుగా పాడడం లేదా గాయకుల మేళము తీసివేయబడాలి. ప్రతి క్రైస్తవుడు హృదయములో పాడుతూ గానం చేస్తూ, ఉన్నట్టయితే బహిరంగంగా వినిపించే వాయిద్య సంగీతం తీసివేయబడాలి.

---

సూచనలు

[1]Josephus *Antiquities* 6.8.2. [2]James W. McKinnom, "The Church Fathers and Musical Instruments" (doctoral dissertation, Columbia University, 1965).

# ఆరాధనలో యాంత్రిక సంగీతం: నాలుగు దైవికమైన చట్టాలను ఉల్లంఘించునదై ఉంటుంది

హ్యూగో మెక్కార్డ్

యాంత్రికమైన సంగీతం ఉపయోగించడాన్ని ఒకడు ఆరాధనలో ప్రవేశపెట్టినప్పుడు క్రొత్త నిబంధనలో బోధింపబడిన నాలుగు సూత్రాలు నిరాకరించబడతాయి.

## విశ్వాస నియమం (చట్టం)

"క్రీస్తు యొక్క మాట" "వినుటవలన విశ్వాసము కలుగును" (రోమా 10:17). వాక్యాన్ని అనుసరించి, మనం పాడతాం, ప్రార్థిస్తాం, లేఖనాలను చదువుతాం, కానుకలిస్తాం, ప్రభురాత్రి భోజనంలో పాలుపొందుతాం (1 కొరింథీయులకు 11:26; 16:1, 2; కొలొస్సయులకు 3:16; 4:16; 1 తిమోతి 2:1, 2). "లేఖనములయందు వ్రాసియున్న సంగతులను అతిక్రమించకూడదని" (1 కొరింథీయులకు 4:6; ASV) విశ్వాస నియమము క్రైస్తవులకు ఆదేశిస్తుంది. "క్రీస్తు బోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందునకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడని" మనం చెప్పబడ్డాం (2 యోహాను 9ఎ; NIV).

## ఆరాధనా నియమం (చట్టం)

అంగీకార యోగ్యమైన ఆరాధన (1) ఒకని హృదయములో సరియైన స్వభావం గలదై ఉంటుంది (యోహాను 4:24); (2) సత్యానికి అనుగుణంగా ఉంటుంది (అంటే, దేవుని వాక్యానుసారంగా ఉంటుంది; యోహాను 4:24; 16:13; 17:17; కొలొస్సయులకు 3:17); (3) "మనుష్యులు కల్పించిన పద్ధతులు" లేనిదైయుంటుంది (మత్తయి 15:9).

## ఏకత్వపు నియమం

"క్రీస్తు బోధలో" (2 యోహాను 9; యోహాను 12:48 చూడు). "సమాధానమను బంధముచేత **ఆత్మ** కలిగించు ఐక్యతను కాపాడుకొనుటకు" పైగా పవిత్రత ఉంది (ఎఫెసీయులకు 4:3). ("మొట్ట మొదట పవిత్రమైనది, తరువాత సమాధానకరమైనది"; యాకోబు 3:17), క్రీస్తు బోధ సమస్య కానప్పుడు, "కలహము, ... క్రోధము, కక్షలు,

భేదములు, విమతములు, అసూయలు ..." మొదలైనవి "శరీర కార్యములని" ఎరిగియుండి, స్థానిక సంఘమంతయు ఏకంగా ఉండునట్లు తనకు చేతనైనదానినంతటిని చేయడానికి ప్రతి క్రైస్తవునికి ఏకత్వపు నియమము పిలుపునిస్తుంది (1 కొరింథీయులకు 1:10; గలతీయులకు 5:19, 20).

## ప్రేమ నియమం

"సహోదర ప్రేమ నిలువరముగా ఉండనీయుడి" (హెబ్రీయులకు 13:1; KJV). స్వార్థరహితమైన ప్రేమ పని చేస్తున్నప్పుడు, "ప్రతివాడును తన సొంత కార్యములను మాత్రమే గాక యితరుల కార్యములను కూడ చూచే పనిని క్రైస్తవులు నెరవేర్చువారై యుంటారు" (ఫిలిప్పీయులకు 2:4). 1859లో, Midway, Kentucky వద్ద సహోదర ప్రేమ లేనట్టుంది. మెలోడియన్ అనేదాన్ని ఆరాధన స్థలానికి తెచ్చి ఉపయోగించినప్పుడు, కొందరు క్రైస్తవులు వెళ్లేలా బలవంతపెట్టబడ్డారు. ఇతర క్రైస్తవుల సహవాసం కంటె యాంత్రిక శబ్దాన్ని నాయకులు ఎక్కువగా ప్రేమించారు. Midway కాలేజీ గ్రంథాలయంలోని గాజు పెట్టెలో గౌరవపదమైన స్థలంలో జ్ఞాపకార్థంగా ప్రదర్శించారు – వాస్తవానికి ప్రేమా నియమాన్ని అతిక్రమించిన జ్ఞాపకార్థమిది.

> ఎవడైనను – నేను "దేవుని ప్రేమించుచున్నానని" చెప్పి, తన సహోదరుని ద్వేషించిన యెడల అతడు అబద్ధికుడగును; తాను చూచిన తన సహోదరుని ప్రేమింపనివాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు. దేవుని ప్రేమించువాడు తన సహోదరుని కూడ ప్రేమింపవలెనను ఆజ్ఞను మనమాయనవలన పొందియున్నాము (1 యోహాను 4:20, 21).

# ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించేది ఎంత తరచుగా?

ప్రభురాత్రి భోజనానికి సంబంధించి అడిగే ప్రశ్నలలో ఎంత తరచుగా అనేది ఎక్కువగా అడుగబడుతుంది. ప్రతి వారం అందులో పాల్గొనడంవలన దాన్ని చులకన చేసినట్టు ఉంటుందని కొందరు తలంచుతారు. అయినా పాటలు పాడడం, ప్రార్థించడం, ప్రసంగించడం, లేక కానుకలివ్వడం అనేవాటి విషయంలో ఎవరును అలా తలంచినట్టు లేదు. ప్రతి వారం ప్రసంగించడంవలన దేవుని వాక్య ప్రకటన చులకన చేయబడుతుందని మాట్లాడిన సువార్తికుని నేనెక్కడా వినలేదు. ఏ వాదనయైనా పొందికగా నిలబెట్టుకొన లేనట్టయితే, అది బలహీనమైనదైయుంటుంది. ఆరాధనను వ్యక్తపరచే దేనినైనా చులకనగా చేయడమనేది ఆరాధికుని యొక్క స్వభావం మీద ఆధారపడియుంటుందే గాని, అది ఎంత తరచుగా చేయబడుతుందనేదాని మీద కాదు.

దేనిలోనైనా క్రొత్త నిబంధనను ప్రమాణంగా ఉపయోగించినట్టయితే, సంఘ ఆరాధనలో అది నిశ్చయంగా ప్రమాణమైయుండి తీరాలి. వారి జీవితాల్లో దేవుని యొక్క చర్యకు క్రైస్తవులందరి సరియైన జవాబు ఆరాధనయైయుంది. వారి ఆరాధనల్లో ఆది క్రైస్తవులు అపొస్తలుల బోధచే ఉపదేశించబడి నడిపింపబడ్డారు. వారములో మొదటి దినాన లేక ప్రభువు దినాన వారు "రొట్టె విరచుటకు" – అంటే, ప్రభురాత్రి భోజనంలో పాలుపొందడానికి కూడినట్టు ఎంతో అధిక సాక్ష్యముంది. పౌలును అతని ప్రయాణపు సహచరులును త్రోయకు చేరుకున్నప్పుడు, సంఘం కూడేవరకు వారమంతయు వారక్కడ నిలిచారు. ఆదివారమున వారు రొట్టె విరుచుటకు కూడిరి (అపొస్తలుల కార్యములు 20:7). యూదయలోని పేదలైనవారికి సహాయము చేయుటకు కావలసిన ధనాన్ని ఆదివారమున పోగుచేయాలని కొరింథీయులకు పౌలు బోధించాడు; ఎందుకంటె వారు ఆ దినాన ఎలాగైనా కూడి వస్తారు గనుక (1 కొరింథీయులకు 16:1, 2). సరియైన విధంగా ప్రభురాత్రి భోజనంలో ఎలా పాలుపొందాలో అతడు అంతకు ముందే ఉపదేశించాడు (అధ్యాయం 11), ప్రభువు యొక్క జ్ఞాపకార్థపు విందులో పాలుపొందడానికి వారు కూడివస్తారనే విషయాన్ని యిందు గుప్తం చేస్తూ పౌలు ఈ సంగతి చెప్పాడు. వారంలో ఒకసారి, ప్రతి ఆదివారం అనేది ఆరాధనకు కూడడం ఎక్కువ తరచుగా ఏమీ కాదు. అప్పుడు, ప్రభువు బల్లచుట్టు కూడడం కూడ ఎక్కువ తరచు ఏ మాత్రమూ కాదు. దీనికి వేరుగా ఆది సంఘం చేసినట్టు ఏ రుజువూ కన్పించదు. వారు అపొస్తలుల బోధను వెంటాడారు. అలాగే మనమును చేయ బద్ధులమైయున్నాం.

# ఆయన వాక్యము ద్వారా దేవునితో సంబంధం కలిగియుండుట

అన్యోన్య సహవాసమనే భావన తరచుగా ప్రభురాత్రి భోజనంలో పాలుపొందేదానితో సంబంధం కలిగియుంటుంది. ప్రార్థన కూడ దేవునితో సంబంధం కలిగియుండడమేనని మనం సూచించాం. ఏదియెలాగున్నా, అన్యోన్య సహవాసమనే చక్రము వాక్యము చదువుట లేక ప్రసంగించుట అనేది లేకుండ పూర్తి కాదు. మనతో దేవుడు మాట్లాడడానికి ఆయన కోరుకున్న స్పృసించగల మార్గం ఇదే. ప్రార్థన మరియు పాడుట దేవునితో మనం మాట్లాడే సాధనమైయుంది. వాక్యం ద్వారా దేవుడు మనతో మాట్లాడాడు. “ఆరాధనలోని ప్రార్థనయందు మన హృదయ వాంఛలను దేవునికి వ్యక్తపరచుతాం. ఆయన మాట వినడంలోని ఆరాధన దేవుని వాంఛలను మన హృదయంలోనికి చేర్చుకునే కార్యమైయుంది” అని Jimmy Jividen అన్నాడు.[1]

ప్రసంగించడం దేవుని శుభ సందేశాన్ని ప్రచురించడమైయుంది. ఆరాధనలో ప్రసంగించడం అనే భావన యొక్క మాన్యతను గత సంవత్సరాల్లో సర్దిపుచ్చుకొన జూచినట్టు Andy T. Ritchie అంగీకరించాడు. ప్రసంగించడమనే భావన *kerygma*గా పఠించిన ఫలితంగా వచ్చింది, “చాటించు,” “ప్రకటించు,” లేక “ప్రచురము చేయు” అనే గ్రీకు పదం యొక్క అర్థమైయుంది. (మత్తయి 12:41; 1 కొరింథీయులకు 1:21; 2 తిమోతి 4:17 చూడు.) అతడిలా రాశాడు, “మనుష్యులకు ఈ సందేశాన్ని క్రొత్తగా హామి యిచ్చునట్లు, ఒప్పింపచేయునట్లు, ఉత్తేజపరచునట్లు ప్రసంగించునది చాటునప్పుడు, అది పాడుటతోను, ప్రభురాత్రి భోజనంతోను *kerygma* యొక్క ఆత్మతో తక్కిన ఆరాధన ‘కార్యములు’ అన్నియు యథోచితమైన (అర్థమైన)వై ఉంటాయి.”[2]

ప్రవచించడం వలె ప్రసంగించడం కూడ, మరియొకనికొరకు మాట్లాడడమై ఉంటుంది. “విశాలమైన భావంలో న్యాయసమ్మతమైన ఏ సువార్తికుడైన ప్రవక్తయే.”[3] ఆరాధనలో కూడివచ్చిన ప్రజలతో తన దేవుడు మాటలాడడానికి కోరుకున్న విధానం ప్రసంగించడం. ఆరాధికులను ఆయనవైపు మళ్లించుటకు గాను ప్రసంగికులు కేవలం దేవుని వాక్యము మాత్రమే మాట్లాడేలా తమ పాత్రలను కాపాడుకోనెరగాలి. మరి ఏ యితరమైన ఉద్దేశంతో ప్రసంగించడమైనా ఆరాధనా విధానానికి వ్యతిరేక ఫలితాలనిస్తుంది. ప్రసంగీకుడు నిజంగా దేవుని సేవకుడైయుండి, మరియు సందేశం దైవ సందేశమే అయినప్పుడు, తన వాక్యాన్ని ప్రకటించడానికి దేవుడు ప్రసంగీకుని స్వరాన్ని వాడుకుంటాడు. చాటింపబడిన దేవుని సందేశాన్ని సమాజ కూడిక తిలకించి దానితో

పోషింపబడి లోబడినట్టయితే, వారు దేవుని ఘనపరచతారు. అది ఆరాధనయై ఉంటుంది! వాక్యమును విని, స్వీకరించడం ద్వారా, ఆరాధికుడు దేవునితో సంబంధం కలిగి ఉంటాడు.

సూచనలు

[1]Jimmy Jividen, *More Than a Feeling: Worship That Pleases God* (Nashville: Gospel Advocate Co., 1999), 121. [2]Andy T. Ritchie Jr., *Thou Shalt Worship the Lord Thy God* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1969), 77. [3]Ibid., 97.